తన పూర్వీకుల కన్నా గొప్ప పేరు సంపాదించడానికి అతను ఎంచుకున్న మార్గం ఏమిటి?

## గంటి రమాదేవి కథ

# ఈ కథ చదవకు

రాత్రి మిగిలిపోయిన ఉప్పుడు పిండిలో, నువ్వులనూనె నిండుగా పోసుకుని, కొబ్బరి పచ్చడితో తాపీగా తింటూవుంటే నాకో గొప్ప అయిడియా వచ్చింది.

ఆ అయిడియా నాకు రావలసినది కాదు. రైలు ఇంజను, విమానం, సైకిలు, రిక్షా కనిపెట్టిన గొప్పవాళ్ళకు రావలసింది. అరె... నా కొచ్చేసిందే? దీంతో నా పేరు ఏదో క్లాసు సాంఘికంలో రావడం ఖాయం! ఫొటో కూడా వేస్తారు... ఓ ఫొటో ఓటి సిద్ధం చేసుకోవాలి! ఇది మరో అయిడియా... ఏమిటి నాకి ఇలాటి గొప్ప గొప్ప అయిడియాలొచ్చేస్తున్నాయి.

తింటున్న ఉప్పిడి పిండి వైపు అనుమానంగా చూశాను... దీంట్లో ఏదో వుంది. విమానాలు కనిపెట్టిన... ఎవడాదు? రైటు సోదరులు, విమానం కనిపెట్టబోయేముందు, ఇలాటి పిండో పిండాకూడో తినే వుంటారు. మరి రైలింజన్ కనిపెట్టిన వాడు... వాడి పేరేంటి?... వాట్లేజ్ హాజ్ జేమ్సు?... ఆ... వాట్టు' గాడు. వాడు తిన్నాడా? ఈ పిండి... దీని మీద మరో పరిశోధన చెయ్యాలి.

ఈలోగా నే కనిపెట్టిన విషయం ఎవరికైనా చెబితే!... వద్దు... మునుపటి అ- చేదు అనుభవాలు గుర్తుకొస్తున్నాయి.

అవేంటంటే—

మొదటి చేదు అనుభవం!

కొన్నినెలల క్రితం మాట.

ములక్కాడలు, కరివేపాకు వేసి ఘుమ ఘుమలాడుతున్న మామిడికాయ, కందిపప్పు



పులుసు మూడోసారి వేయించుకు తింటూ వుంటే, అమ్మ ముఖం విచారంగా మారిపోడం కనిపెట్టాను. అలాంటప్పుడు ఆవిడ్ని జాలిగా చూడ్డం నా కలవాటు.

ఎందుకంటే ఆ ముసలావిడ చాలాగా తినలేదు కదా! అందుకే ఆ ఏడుపు ముఖం.... అది నా అనుమానం.

నేను జాలిగా ఆవిడకేసి చూస్తూ వుంటే

ఆవిడ నాకేసి ఇంకా జాలిగా చూస్తూ వుంది... చివరకు అంది.

"వెంకటప్పా! నీ కెన్నేళ్ళురా?"

నా వయస్సు ఎవరైనా అడిగితే నా కెంతో గర్వంగా వుంటుంది. మా క్లాసులో నేనే కదా పెద్ద... ఎన్నో ఏళ్ళుగా మా క్లాసులో నా అంత వయస్సువాడు రాలేదని మా హెడ్మాష్టారు నాతో ఎన్నోసార్లన్నాడు.

"పదిహేడు..." గర్వంగా అన్నాను.

"ఎన్నో క్లాసులో వున్నావు?"

నా క్లాసు లెక్కపెట్టడానికి వేళ్ళు లెక్కపెట్టాలి. ఓ చేత్తో అన్నం తింటూ వేళ్ళు లెక్కపెట్టడం కష్టంకదా!

అప్పుడే తళుక్కుమని ఓ అయిడియా వచ్చింది.

కంచంలో వేళ్ళు 'చిటుకు' లాడించి లెక్కపెట్టాను, ఎంతో తెలివిగా... నా రహస్యాన్ని ఎవరూ కాపీ కొట్టకుండా వుండాలని, నా 'చిటుకు' రహస్యం నా దగ్గరే వుంచుకున్నాను. మేధావులంతా అలాగే చేస్తారు!

"ఏడో క్లాసు!" గర్వంగా అరిచాను.

"వయస్సు పదిహేడు... చదువుతున్న క్లాసు ఏడు... ఈ వయస్సులో మీ తాత మెట్రిక్యులేషన్ పూర్తిచేశాడు. మీ మేనమామ ఉద్యోగంలో చేరాడు. కష్టేఫలిగా... కష్టేఫలి అంటే మాటలా" అంటుంటే నే నన్నాను.

"అమ్మా! నీళ్ళలా నేను అనను నా పేరు ఏదో తర్వాత 'పత్రిక'లో వచ్చేటట్టు చేసుకుంటా" అన్నా.

మరి పత్రికలో ఫోటో రావాలంటే మెట్రిక్యులేషన్ చాలదు... కష్టేఫలి అయితే మాత్రం ఏం? అలాటి కష్టేఫలులు చాలా మందే వుంటారు కదా?

అమ్మకి చాలా చిన్న మెదడు. నా ఆలోచనలు ఆవిడ కర్థం కాలేదనుకుంటా!

అప్పట్నించి మొదలయింది నా మేధస్సు వేట.

పుస్తకాలలో ఫోటోలు పడ్డవాళ్ళ కథలు చదివాను. పేరు సంపాదించాలంటే ఎన్నో మార్గాలు.

కథలు రాసి గొప్ప పేరు తెచ్చుకోవచ్చు! సంఘసేవ చేసి పేరు కొట్టేయవచ్చు! సినిమాల్లో చేరి నాయకుడై పోవచ్చు!

ఏదైనా కనిపెడితే, బోల్డు డబ్బులు పేరు!

ఆలోచించగా కథలు రాయడం 'బెటర'నిపించింది.

ఒక కథ రాశాను... చదవండి.

"అనగా అనగా ఒక కొంగ... దానికి పొడవైన ముక్కుండేను. ఆ కొంగ వున్న కాలువలో ఓ నక్కుంది. అది టక్కులమారిది. కొంగకూ, నక్కకూ ఓ రోజు దెబ్బలాట వచ్చేను— (ఎందుకో తెలీదు! బహుశా నీళ్ళపంపు దగ్గరుండొచ్చు).

నక్క తెలివిగా కొంగను భోజనానికి పిలిచేను. ఓ పళ్ళెంలో చేపల పులుసుపోసి తినమనేను. కొంగ ముక్కు పట్టుకారలా పెద్దది కాబట్టి తినలేకపోయేను. అప్పుడు నక్కబావ (ఎవరికి బావ? నాకు మాత్రంకాదు. నాకు నక్క అక్కలులేరు) ఆ చేపల పులుసు శుభ్రంగా జుర్రేసింది.

కొంగ చిన్నబుర్రలో నక్కకు పాఠం

నేర్పాలని అనుకొనేను. కొంగ నక్కను భోయివాన్ని పిలిచెను. ఓ పొడుగు మూతి కూజాలో పాయసం పోసి తినమని నక్కను అడిగింది... మరి నక్క బావ తెల్లమొహం వేసెను.

నీతి:— కొంగలవల్ల నక్కలు మోసపోవును.

ఈ కథముత్యాల కోసలాం రాసి ఓ ఎడిటరు గారి దగ్గరికి తీసెక్కెళ్ళా ఆయన నన్ను తలెత్తి చూసి ఏదో చదువుకుంటు న్నాడు.

ఈయనకో పాఠం చెప్పాలి. నాలాంటి వాడొస్తే ఇలాగేనా మర్యాద చేయడం!

'సర్! నేను సాంఘిక, సామాన్య ఇలాగే, ఇంతకన్నా గొప్పగా చదువుతున్నా! కాని రెండుసార్లు పరీక్ష పోయింది".

ఆయన తలెత్తిచూసి, "ఏం కావాలి".

"పరీక్షలా! తలెత్తకుండా చదివేస్తున్నారు!..." అడిగాను వెటకారంగా.

ఆయన కళ్ళజోడు తుడిచి పక్కన పెట్టి, "ఏమన్నారు" అన్నాడు.


"నా పేరు వి.వి.వి.టిక్కు. నేనో కథ రాసాను. నాకో వెయ్యి ఇవ్వకపోతే గాని న ల్లకాదు. మీ పుస్తకంలో ఫోటో వేయకుంటే నా అభ్యంతరం లేదు"

ఆయన నాకేసి వింతగా చూసి అన్నారు.

"ఏదీ ఆ కథ..."

మా అమ్మకూడా ఇలా వింతగా చూస్తూంటుంది అప్పుడప్పుడు. ఈయనా అంతే! నేనేం వెర్రి వెంగళప్ప ననుకుంటు న్నారా? (అప్పుడు నన్ను గుర్తుకొచ్చింది, నా పేరు. అదేంటంటే విస్తవఝుల వెంకటప్ప. అందరూ వెర్రి వెంగళప్ప అని పిలుస్తారు... పైకి వచ్చే మేధావుల్ని చూస్తే కన్ను కదా! ఆ ఉక్కు రోషంతో అలానే అంటారు.

నా కథ చదివి ఆయన ఒకటే నవ్వు.



ఆయన ఆఫీసులో పనిచేసే వాళ్ళని పిలిచి ఆ కథ చదవమన్నారు. అందరూ ఒకటే నవ్వు. అందులో ఎర్రగా వున్నాయన. నేలమీద పొర్లి పొర్లి మరీ నవ్వాడు.

"ఎ.ఎ.ఎ. టప్పా వెయ్యి రూపాయలిస్తే గాని కుదర్దా" అన్నాడు ఎడిటరు నవ్వుతూ, ఇలాటివోటి నా మేధస్సు నాకు తోడు పడేది.

"కావాలంటే ఓ పది పైసలు తగ్గించుకోండి" అన్నాను ఎంతో తెలివిగా.

తర్వాత ఆ కథ తిరిగిచ్చేసాడు, ఎడిటర్.

"మా పత్రిక మీ రచన వేసుకునే లెవ లెక్కి రాలేదు... ఓ మూడొందలేళ్ళ తర్వాత కనపడండి..." అన్నాడా ఎడిటరు.

నాకు ఓ అనుమానం వచ్చింది.

"ఎప్పుడు రమ్మంటారు? పొద్దున్నా? సాయంత్రమా?" అడిగాను.

మళ్ళీ భోళ్ళుమని ఆయన నవ్వు! ఆయనలా ఎందుకు నవ్వాడో నాకిప్పటికీ అంతుపట్టలేదు!

రెండో చేదు అనుభవం.

ఆ తర్వాత, మరో కథ రాయలేదు.

నేధని పేరు రావాలంటే ఈ కథోటి చాలు.

మరి ఇలా కాళ్ళీక్కుమంటే, మా తాతలా, మెట్రికేషన్ చదవమని మా అమ్మ పేరు పెట్టెయ్యచ్చు. అందుకని బాగా ఆలోచించి మంచి పేరు సంపాదించాలనే అయిడియాకు కొంచెం ఉపిండి తినిపించాను. అప్పుడు తట్టింది పేరు వచ్చే వుపాయం. సంఘసేవ...

మా పక్కవీధిలో, చెరువు గట్టున శివాలయం పక్కన, సాప్పనంసే రావు గారని ఓ పేరుమోసిన సంఘ సేవకులొకాయన వున్నారు.

ఆయన దగ్గరికెళ్ళి నా మనసులో మాట చెప్పాను.

"మేష్టారూ! మీకులాగే నాకు సాంఘసేవటప్ప అన్న పేరు సాంపాదించాల్నుంది".

ఆయన నన్ను చూసి భారంగా ఓ నిట్టూర్పు విడిచి అన్నారు!

"నీ పేరేమిటి?"

"ఎ.ఎ.ఎ.టప్పా... అంటే పూర్తిపేరు ఇస్తినరుగుం వెంకటప్ప..." అన్నాను.

"ఓ" అన్నారాయన భారంగా నిట్టూరుస్తూ.

"ఎందుకు సాంఘసేవ టప్ప... కావాలనుకుంటున్నావు?" అన్నారు మళ్ళా.

"ఎందుకేమిటి? పుస్తకంలో నా పేరు పడొద్దా?"

"పుస్తకంలో పేరెందుకు?" మరోమారు దీర్ఘంగా నిట్టూర్చి అన్నారాయన.

"ఎందుకేమిటి? నేను మా తాతలాగే మెట్రికేషన్ చదవాలనా మీ వుద్దేశం?... ఇంకా నేను మేధావినన్న విషయం మర్చిపోకండి..." అన్నా గట్టిగా.

"ఊ... సరే... ముందొకటి నేర్చుకో..."

"ఏమిటి... మీలా మూల్గడమా?" అన్నాను. ఆయన మరోమారు కోపంగా మూలిగిఅన్నారు.

"రోజూ నేను చేసే పనులు చూస్తూ

అలాగే వెయ్యి..." అన్నారు పొప్పవంపే రావుగారు.

ఆ రోజునుంచి ఆయన చెప్తుంటూ ఆయన చేసే పనులు జాగ్రత్తగా గమనించాము.... ఓస్... వంపు పేరంటే ఇదేనా...

నాలుగు రోజుల తర్వాత పొప్పవంపే రావుగారి దగ్గర సెలవు తీసుకున్నాము.

"వంపే గారూ! మీ దగ్గర మెలకువ లన్నీ కనిపెట్టేసాము... ఇక నే నెళతా..." అన్నాము.

ఆయన ఏడుపు ముఖం పెట్టి అన్నాడు.

"మెలకువలన్నీ కనిపెట్టేశావా? నీ దుంప తెగ... నా పేరు కొట్టేస్తావా ఏమిటి? నీ ముఖం మండా..."

ఓ తెలివైనవాడు ఇటువంటి తిట్లు తినడం సాధారణం కదా అని ఎవరో అన్నారు.

ఇప్పుడిప్పుడు ఒకళ్ళు చెప్పిన నీతి వాక్యాలు జ్ఞాపకం కూడా వస్తున్నాయి.

నా మెదడు మరుగుతనానికి మరోమారు ఆశ్చర్యపోయాము.

"ఒరే! నువ్వు ఒట్టి... ఓ రోజు నీ ఫొటో; పేరు పుస్తకంలో పడ్డంఖాయం రారో య్!" అని నా పేరు నేను తిట్టుకున్నా.

పొప్పవంపే రావు ప్రొద్దున్న లేచి నిద్రలో నడుగుల పెడతారు... నేను అలాగే చెయ్యాలి.

మర్నాడు తెల్లవారుతూనే లేచి బయటకు నడుగెత్తాము.

తెల్లవారలేదు... ఇంకా చీకటిగానే వుంది... కొంచెం కష్టం... మానేస్తే. అనుకున్నాము.

పొప్పవంపేరావుగారు ఇలా అనుకుని వుంటే. ఆయన కింత పేరొచ్చేదా? నాకూ పేరు రావాలి?

లేదా మా మేనమామలా ఏ కవిత్వమో అనడం నాకిష్టంలేదు.

ఆవేశం తెచ్చుకుని బయటకు నడుగెత్తాము.

మా ఇంటి ముందు గుడిసెలు దాటి



చిన్న పేరు

"నా పేరుమరీ పొడుగైపోయిందిరా. చిన్న పేరుతో పిలిపించుకోవాలనుంది"

"అంటే అడగండి చెబుతాక అని అన్నట్టు"

"కరెక్ట్‌గా చెప్పావ్‌రా"

"సర్లే. నీ పూర్తి పేరేంటో చెప్పు. అలాగే పిలుస్తా"

"వెంకట ఫణిరాజ్ వర్మ"

"......."

కె.వంశీనాథ్ (సికింద్రాబాద్)

ముందు కుక్కలు... మురికి కాలువలు. పేరు పొందిన వాళ్ళు, గొప్ప వాళ్ళు కావాలనిన వాళ్ళు ఇలాటి చిన్న చిన్న వాటికి భయపడితే ఎలా?

వీరావేశంతో పరుగు మొదలుపెట్టాను. అప్పుడు మొదలయింది అసలు ట్రబుల్! గుడిసెల ముందున్న కుక్కలు బెదిరి అరవ డం, మొదలెట్టాయి.

ఎవరో 'దొంగ... దొంగ' అని అరిచారు.

గుడిసెల ముందు పడుకున్న వాళ్ళు లోనపడుకున్న వాళ్ళు అంతా బిలబిలా బయటకు వచ్చారు.

ముందు నేను వెనక కుక్కలు... ఆ వెనుక అరుస్తూ మనుషులు...

ఒకటే పరుగు... ప్రాణంకోసం పరుగు...

ఆ తర్వాత మళ్ళీ పరుగు పెట్టలేదు. ఈ విషయం సాస్పనంపే రావుగార్కి చెప్పాను.

ఆయన ఓ విచారపు నిట్టూర్పు విడిచారు.

"సంఘసేవ అంటే చీకట్లో పరుగెత్తడం కాదు" అన్నారు.

"మరి విచారంగా నిట్టూర్పులు విడవ డమా" అనబోయి ఆగిపోయాను.

ఎవరో వచ్చారు ఆ సమయంలో రావుగార్ని కలిసేందుకు.

సామాజిక స్పృహ సంఘ సేవకులు రావుగార్కి నమస్కారములు అన్నారు.

అప్పుడే నా కర్థమైపోయింది, ఒక విషయం ఈ రావు పుస్తకంలోకి ఎక్కాడు! ఎందుకంటే ఇంత పెద్ద పేరున్నవాడు నాకే టెన్త్ బుక్‌లోను కనపడ్లేదు.

ఆ వచ్చినాయన నన్నుచూసి "ఈయనెవరండీ?" అడిగాడు సాస్పనంపే రావుగార్ని.

ఆయన విచారంగా నిట్టూర్చడం చూసి నన్నే అడిగాడు.

"అబ్బాయ్! ఏం చదువుతున్నావ్?"

"ఏడో తరగతి!"

"ఇప్పట్నించి ఎందుకు నీకీ సంఘసేవ లూ అవీనూ మంచి తెలివైన వాడిలాగే వున్నావే!"

"అవునండీ! నా తెలివికి కారణం నే తినే..."

నా మాట వినకుండానే ఆయన వెళ్ళిపోయారు.

"తెలివైన వాడ్ని ఈ లోకం పట్టించుకోదు". అని విషాదంగా అనుకున్నాను.

ఈసారి నా కొచ్చిన అయిడియాకి లోకం మెచ్చుకు తీరాలి. తలవంచాలి... అదేమిటో తెలుసుకోవాలనుందా?... ... హమ్మ ఆశ...

మూడో చేదు అనుభవం:

ఇన్నాళ్ళూ నా తెలివైన బుర్ర ఎందుకు పనిచేయలేదో నా కర్థం కాలేదు.

కథలన్నీ సంఘసేవనీ ఎంతో కాలం వ్యర్థా అయిపోయింది.

డబ్బు, పేరు, పలుకుబడీ అన్నీ వుండేవి సినిమాల్లోనే, సినిమా హీరో అయితే! దానికేం చెయ్యాలి?

పరిస్థితులు బాగా పరిశీలించాను. సినిమా హీరో అవ్వాలంటే సినిమా తీసేవాళ్ళను పట్టుకోవాలి/ అని ఎక్కడో

తీస్తారో రహస్యంగా వాకబు చేశాను. నా భయం నాది. నా ఆలోచన ఇంకెవరికయినా వస్తే వాడు నా హీరో ఛాన్సు కొట్టేస్తాడు. నే వెధవలా ఏ మెటికిలేషనో చదువుకోవాలి మా తాతలా!

సినిమాలు స్టూడియోలో తీస్తారని తెలిసి సైకిలెక్కి బయలుదేరాను. శ్రీ లక్ష్మీస్టార్ ఫోటో స్టూడియో తలుపు కొట్టి, హీరో ఫోజిచ్చి నిలబడ్డాను... స్టూడియో వాడు అదిరిపోయినట్టున్నాడు.

"ఏం కావాలి?" అనడిగాడు.

"ఆ మాత్రం తెలీదా?" అన్నాను హుందాగా!

గుడ్లు మిటకరించి, నోరు వెళ్లబెడితే, నేనే జాలిపడి చెప్పేసాను.

"నాతో సినిమా తియ్యి..."

"ఇక్కడ ఫోటో తీస్తారు. సినిమా తియ్యరు..." అన్నాడు వాడు.

వాణ్ని పరీక్షగా చూశాను.

అర్థమై పోయింది.

నీడికి నేను హీరో అవ్వడం ఇష్టం లేనట్టుంది. ఇదేదో కుట్రలో భాగమే!

"సినిమా తియ్యి! నాకేం తెలీదనుకోకు... స్టూడియోల్లో సినిమాలో తయారవుద్ది..." అన్నాను ఎంతో తెలివి కనపరుస్తూ.

ఇక వాడి దారికి రావల్సిందే!

వాడి ముసిముసిగా నవ్వుతూ అన్నాడు.

'సినిమా హీరో' అవుతావా? అద్దంలో ముఖం చూసుకో—" అన్నాడు...

"ఈ ఎలుక ముఖంగాడు నాకు చెప్పడమా" అని ఆవేశం వచ్చి అద్దంలో చూసుకున్నాడు.

అద్దంలో ఇద్దరు.

ఓ అందగాడు...

ఇంకోడు... అబ్బ వాంతొస్తోంది.

స్టూడియో వాడు అయ్యుండచ్చు...

బయట ఎవరో పిలిచారు...



## సరికొత్త వీడియో రికార్డర్

ఈనాడు ఎక్కడచూసినా వీడియోలే! పెళ్లిళ్లవంటి ఫంక్షన్లలో ఫోటోలు తీయడం ఈనాడు పాత ఫ్యాషన్. ప్రతివారు వీడియోనే ఆశ్రయించడం నేటి ఫ్యాషన్. బ్రిటన్‌లోని ఇరవై మిలియన్ ఇళ్లలో సగంమంది ఇళ్లలో వీడియో రికార్డర్ ఉంది. అయితే మనం టైమ్ సెట్‌చేసి ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆటోమేటిక్‌గా రికార్డు చేసే సదుపాయం మాత్రం వారికి లేదు. అయితే వారికి ఆ ముచ్చట కూడా అతి త్వరలోనే తీరబోతోంది. వైర్‌లెస్ ఇన్‌ఫ్రారెడ్ లింక్‌ద్వారా మనకు కావలసిన సమయంలోనే ముందుగా టైం సెట్‌చేసి రికార్డుచేసే సదుపాయాన్ని జపాన్‌కు చెందిన ఒక కంపెనీ వీడియో రికార్డ్‌కు కలుగజేస్తోంది. దీని ధర 450 పౌండ్ల దాకా ఉంటుంది. (సుమారు తొమ్మిదివేల రూపాయలు!) అయితేనేం! ఎంత చక్కటి సదుపాయమిది!

—జూపిటర్

అద్దంలో ఇప్పుడు ఒకరే వున్నారు...

ఇంకో అందగాడు లేడు.

నాకాశ్చర్యం వేసింది.

నేనక్కడే వున్నాను.

మరి అందగాడు కనపడడేం!

'స్టూడియో మనిషి వెనకనుంచి నవ్వుతూ అన్నాడు హీరో అవ్వబోయారనే ఈ ముఖంతో''

మళ్ళీ అద్దంలో ఓ అందగాడు కనపడ్డాడు. నాకిప్పటికీ అంతుపట్టలేదు.

ఆ అద్దంలో కనబడ్డ ఆ దరిద్రముఖం వాడెవరయినదని.

అదేమాట ఆ స్టూడియో వాడినడిగాను. వాడు ఒకటే నవ్వు... స్టూడియో పునాదులెగిరిపోయేట్టు నవ్వాడు.

నాలో రెండు ప్రశ్నలు!

అద్దంలో ఆ దెయ్యం ముఖం వాడెవడు?

స్టూడియో వాడెందుకు నవ్వుతున్నాడు?

మీకు తెలుసా?

పాదరసం లాటి బుర్రవున్న మేధావికైనా తెలీపోతే మీకెలా తెలుస్తుంది?

నా 'లెవల్' వేరు కదా!

ఇప్పుడు నాకొచ్చిన అయిడియా ఏమిటో ఎలా వచ్చిందో చెప్తా!

వైకుంఠం మేష్టారు జాగ్రఫీ పాఠం చెబుతున్నారు.

మందపాటి కళ్ళద్దాల వెనకనుంచి ఆయన కళ్ళు చింతాకుల్లాకన్పిస్తున్నాయి.

"అమెరికా సరిగా ఇండియా క్రింద వుంది..." ఇలా అని కొన్ని వందల సార్లు, అలవాటుపడ్డ గుమాస్తా, అప్పులు అడిగేటప్పుడు వాడే మాటల్లాగే చాలాసార్లు చెప్పుంటాడు.

ఆ మాట...

ఆ మాటే... ఎందరో విన్నారు.

ఎవరికీ నా కొచ్చిన అయిడియా రాలేదు.

బుద్ధుడికి జ్ఞానోదయంలా ఆ మాటతో నాకూ జ్ఞానోదయమయింది.

ఆ మాటే నన్ను కోటీశ్వరుడ్ని చేస్తుంది. పెద్ద సైంటిస్టుగా నా పేరు పేపర్లో పడుతుంది.

వైకుంఠం మేష్టారికి నేను ఋణపడి వున్నాను.

ఆయనే లేకపోతే మట్టిలో మాణిక్యంలా నా తెలివి తేటలు మరుగునపడివుండేవి.

ఆయన చెప్పిన ఆ మాటలో ఏముందని మీరను కుంటున్నారు కదూ!

అదే మామూలు మనిషికీ మేధావికీ, టెక్స్టు బుక్కుల్లో ఎక్కేవాడికీ, అవి చదివే వాడికీ వున్న తేడా!

మర్నాడు నా కార్యక్రమం ప్రారంభించాను.

నలుగురు మా వూరి పెద్దల్ని పిలిచాను.

నేను అమెరికా వెడుతున్నాను పైసా ఖర్చు లేకుండా'' అని ప్రకటించాను.

ఎ.ఎ.ఎ.టప్పు అమెరికా వెడుతున్నాట్ట.

అని వూరంతా ఒకటే గోల!

అదీ పైసా ఖర్చు లేకుండా!!

మా వూళ్ళో వున్న మట్టి బుర్ర కొక్కిరాయికి అంతు పట్టలేదు నా పథకం.

నా అమెరికా ప్రయాణం తేదీ నిర్ణయించాను.

మా ఇంటి ముందు ఒకటే జనం!

నేను వెళ్ళవలసిన రోజు వచ్చింది.

నేను ఇంటి ముందున్న జనాన్ని జాలిగా చూశాను.

"ఓ భారతదేశమా! ఎంత మంది చవటల్ని కన్నావమ్మా!! ఇంకో పది మంది నా లాంటి వాళ్ళుంటే నీ గతే వేరుగా వుండేది కదా! మాతా!" అనుకున్నాను.

నే కనిపెట్టిన మంత్రం తలుచుకుంటే నాకే గర్వంగా వుంది.

అక్కడున్న ప్రజలను చూసి చిన్న ఉపన్యాసం దంచాను.

"జనులారా! ఇక మీదట అమెరికా వెళ్ళాలంటే విమానం ఎక్కనక్కరలేదు. వేలు ఖర్చు పెట్టక్కర్లేదు. అక్కడ్నుంచి సామాన్లు తెచ్చుకునేందుకు టాక్సు కట్టక్కర్లేదు. ఎప్పుడు ఎంత మంది వెళ్ళాలన్నా ఫ్రీగా వెళ్ళొచ్చు... రావడం కొంచెం కష్టం!"

"ఎలా?" అరిచారు జనం.

"అది నా బుద్ధిబలం వల్ల సాధ్యమౌతుంది. ఒక రైటు సోదరులు, ఒక జేమ్స్‌వాట్... ఒక వి.వి.వి టప్పు... గిన్నిస్ బుక్కు ఎక్కవలసిన వాళ్ళకే ఇలాంటి అయిడియా లొస్తాయి"

"సర్లేవో! అదేదో చెప్పేదు" అన్నారు జనం.

నేను కోపం తెచ్చుకోలేదు... నాకు తెలుసు నే చెప్పబోయే విషయం విన్న తర్వాత నా కాళ్ళమీద పడ్తారు— వీళ్ళంతా!

"జనులారా! అమెరికా ఇండియా క్రిందుంది అవునా!" అడిగాను.

ఎవరూ మాట్లాడలేదు. చాలా మందికి అమలాపురం కూడా తెలీదు. అమెరికా ఎలా తెలుసుద్ది?

"అమెరికా వెళ్ళాలంటే ఒక పలుగు పారతీసుకుని ఒక గొయ్యి తవ్వాలి. అలా తవ్వగా... అవతలేపు అమెరికా తగుల్తాది.

ఓ తాడట్టుకుని వేలాడుతూ నూతులో దిగినట్టు దిగేయ్యటమే... మీరు రావాలనుకోండి, అదే తాడట్టుకుని ఎక్కుకుంటూ పైకి వచ్చేయడమే!"

నా ఈ అద్భుతమైన అయిడియా విని జనం ఒకటే నవ్వు..." ఆ ఆనందం నేనర్థం చేసుకోగలను.

ఇంత మంచి అయిడియా ఇంతకు ముందు ఎవడిచ్చాడు కనుక!

గిన్నిస్ బుక్కులో నా ఫోటో పడ్తాది చూస్తూ వుండండి!

